


# * పల్లెల్లో నీరా–సారా పోటాపోటీలు
# * ఆత్మకూరు అధ్యక్షుని యింటిపై రాళ్లు
# * లేగుంటపాడులో రెండు శవాలు
# * తిప్పవరప్పాడు–బస్‌క్రిందబాలునిచావు
# * లజపతిరాయికి భక్త్యాంజలి
# * స్వంత నియోజకవర్గంలో శ్రీ ఏ. సి.

### నీరా – సారా పోటీలు

ఆంధ్రప్రభుత్వం నీరా పేరుతో కల్లును ప్రవేశపెట్టడంలో ఒకప్రత్యేకమైన అంతరంగికోద్దేశ్యమేదైనావుందా అనిపిస్తుంది. అది వున్నా లేకపోయినా నీరా అంగళ్ళ పాట పాకవిధంగా తెలిస్తైనవనేమోనని కూడా అనిపిస్తుంది.

ఇలా అనిపించడం మీకు విపరీతంగా తోచవచ్చు. కాని మాకు నిత్యం పల్లెల నుండివస్తున్న నీరామీద సారా, సారా మీద నీరా ఫిర్యాదులనుచూస్తుంటే; ప్రొహిబిషన్‌శాఖ– అశక్తిఅనండి, అసమర్థత అనండి, అవినీతిఅనండి – వైఫల్యానిగూర్చి నిత్యంచూకుతున్న కంప్లైయింట్లను చదువుతుంటే, మేము వైవిధంగా అభిప్రాయపడడంలో విపరీతమేమిలేదని మీరే ఒప్పుకుంటారు.

నీరాపాటదార్లు కల్లుగా అమ్ముకున్నా, కావుడుసారాయిదెబ్బకు, పోటీకి నిల్వగలుగుతున్నట్లులేదు. నీ రా పా ట దా ర్లు దొంగసారాయిని అరికట్టించుటకు స్వచ్ఛందంగా, ప్రొహిబిషన్‌పోలీస్‌కంటె ఎక్కువ శ్రద్ధాశక్తులతో (స్వార్థంతోనేననుకోండి!) పనిచేస్తున్నారు. కాని, రెండుచేతులుచాపే ప్రొహిబిషన్ పోలిస్ అటు కల్లువాళ్ళను పట్టుకోవడంలేదు, ఇటు సారాయివాళ్లను సాధించడంలేదు. ఇద్దరికీ మంచిగావుంటూ తమజేబులు నింపుకుంటున్నారనే ఫిర్యాదులు అనేకం వస్తున్నవి. ఇప్పుడు యీ ప్రస్తావనంతా యెందుకొచ్చిందంటే, కవరగుంట–అల్లూరు నీరాఅంగళ్లవాండ్ల ఘోష చదివినతర్వాత, వచ్చింది. వాళ్లు యిలా అంటారు– "చట్టవ్యతిరేకంగా సారాయి కాసేవాళ్లనువట్టిస్తే, వా రి ని పట్టుకొనక తమ మామూళ్ళ వసూలుచేసుకొనిపోతున్నారు. నీరాఅంగళ్లవాళ్లకు దామాషాలు నిర్ణయించి అదిమ్మని వేధిస్తున్నారు. అది

—తరువాయి 12 వ పేజీలో

### కంటి ఆపరేషన్లలో ప్రపంచ రికార్డు!

జనవరిలో తిరుపతిలో జరిగిన తొమ్మిదవ క్యాంపులో డా క్టరు మోదీ ప్రపంచరికార్డును సృష్టించారు. ప్ర పం చం లో ఎక్కడా వెయ్యి వ డ క ల కు మించిన కంటి ఆస్పత్రిలేదు. కాని మోదీ పక్షం రోజుల్లో 22, 188 మంది కంటి రో గు ల ను పరిక్షించారు; 7,397 మందికి మందిచ్చారు; 30 గంటలలో 1,412 మందికి ఆపరేషన్లు చేశారు. డా క్ట రు మోదీ మునుపు ఏ క్యాంపులోను యిం త మం ది కి యింత తక్కువకాలంలో ఆపరేషన్లు చేయలేదు. సా ర్థ క జ న్మ అంటే యిదేగదా!



జిల్లాపరిషత్తు ఛేర్మెన్ అధ్వర్యంలో, జిల్లావిద్యాశాఖాధికారి పర్యవేక్షణలో నెల్లూరు వి. ఆర్. కాలేజి మైదానంలో నేత్రపర్వంగా జరిగిన రిపబ్లిక్ దినోత్సవంలో బడిపిల్లల క్రీడలు, విన్యాసాలు

# భారత రిపబ్లిక్ దినోత్సవం
## ఉన్నతపాఠశాలలు, సమితులలో సందడి

పల్లెలలో నేడు జాతీయ పర్వదినాలే ముఖ్యమైన పండుగలుగా పరిగణింపబడుతున్నవి. పంచాయతీ రాజ్యం సంస్థలు చైతన్యవంతంగా వుండడం, పాఠశాలలు ఎక్కువకావడం, విద్యావంతులు పెరగడం దీనికి కారణం కావచ్చు. జనవరి 26 తేది భారత రిపబ్లిక్ దినోత్సవం గ్రామగ్రామాన జరిగింది. ఆ వార్తలు దిగువయిస్తున్నాము–

**మనుబోలు:** హైస్కూలులో పంచాయతి అధ్యక్షుడు శ్రీ ఎం. వెంగన్నశెట్టి జండా నెగురవేశారు. ఉదయం సభలో గూడూరు అడ్వొకేటు శ్రీ వై. రామారావు శ్రీ జి. డ్రాయింగ్‌మాస్టరుగారలు; సాయంకాలం సభలో రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణ చిత్రపటాన్ని ఆవిష్కరించి శ్రీ పి. హెచ్. జానకిరామశర్మ, శ్రీ పి.బి.రాఘవేంద్రరావు, శ్రీ డి. రమణయ్యగారలు ఉపన్యసించారు. సభలకు శ్రీ బి. హనుమంతరావు అధ్యక్షతవహించారు. హెడ్మాస్టరు శ్రీ కె. కోటేశ్వరరావు వందనసమర్పణం గావించారు. 'శీవనభార' అను నాటికను, విచిత్రవేషాలను విద్యార్థులు ప్రదర్శించారు.



భారత రిపబ్లిక్ అధిపతి
డాక్టర్ రాధాకృష్ణ

**కనిగిరి:** హ య్య ర్ సె కం డ రీ స్కూలులో హెడ్మాస్టరు శ్రీ ఎస్. శంకరయ్యగారు అధ్యక్షతవహించిన స భ లో వి. రాజగోపాలరావు, కోట సోదరకవులు ప్రభృతులు ఉపన్యసించారు.

**పేనకూరు:** హైస్కూలులో హెడ్మాస్టరు శ్రీ టి. వి. రామయ్య జండానెగురవేసి సభకు అధ్యక్షత వహించారు. శ్రీ చల్లా గోపాల్ ఉపన్యసించారు. శ్రీ పి. శ్రీనివాసులు ఆటలలోను, వి. అశ్వర్థనారాయణయ్య, సి. గోపాల్ తెలుగు, హిందీలలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విజయులైనవారికి శ్రీ ప్రహ్లాదయ్య బహుమతులు పంచారు. కుమారి పి. బాలసరస్వతి వందన సమర్పణంతో కార్యక్రమం ముగిసింది.

**సంగం:** ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ సి. రా మ మూ ర్తి పతాకావిష్కరణం జరిపారు. వారి అధ్యక్షతనే జరిగిన సభలో వి ద్యా ర్థు లు కె. ప్రభాకర రెడ్డి, వి. చంద్రశేఖరం, వి. సీతారామయ్య, పి. వెంకటేశ్వర్లు, ఎ. ప్రమీలాదేవి, జి. మ స్తా న య్య, కె. సుందరి రాజయ్య ఉపన్యసించారు. బి వి. కృష్ణయ్య ధన్యవాదములు చెప్పారు.

—ఎం. జేసుదాస్.

—తరువాయి 12 వ పేజీలో


జీవిత భీమా పట్టాదారులకు


## ప్రయోజనం పొందేవారిని నియమించారా?

ప్రయోజనం పొందేవారి పేరును పట్టామీదే వ్రాయాలి. లేకపోతే, హక్కు–నిర్ధారణ జరుగుతేనే కాని మీ భీమా క్లెయిము చెల్లించబడదు. మీ జీవిత భీమా పట్టా పరీక్షించండి. మీ ప్రయోజనం పొందేవారి పేరు లేకపోతే, నామినేషను లేదా ఎస్సైనుమెంటు ఫారం కోసం వెంటనే జీవిత భీమా కార్పొరేషనుకు వ్రాయండి. సకాలంలో మీ ప్రీమియములను చెల్లించుట గుర్తుంచుకోండి.

ప్రయోజనం పొందేవారిని నియోగించకపోవడంవల్ల, 1964 మార్చి 31తో అంతమైన సంవత్సరంలో 4,400 క్లెయిములు, అనగా బాకీవున్న మరణ క్లెయిములలో 18 శాతం, చెల్లించలేదు.

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ASP-LIC-AS-19

* ప్రభుత్వం చేసేపన్లు చూస్తుంటే వొక్కోసారి నవ్వూ, వొక్కోసారి యేడ్పూ వస్తుంటుంది
** "సాంగ్ అండ్ డ్రామా సెమినార్"

ఇటీవల నె ల్లూ రు లో జరుగుతున్న సభల్లో ఒక కొత్తవ్యక్తి 'నా కంటబడుతూ వచ్చాడు. ఎందుకో ఆవ్యక్తి నాదృష్టిని మరీ ఆకర్షిస్తూవచ్చాడు. ఆ త ని కట్టూ, బొట్టూ, ఆతనిదుస్తులు, వేషభాషలు, ఆతని నడవడికచూస్తే యేదో న్యూ స్ వా ల్యూ (వార్తాప్రాధాన్యం) వున్న మనిషిలా కనపడ్డాడు. ఉండబట్టలేక ఆయనదగ్గరకెళ్ళి 'అయ్యా తమ రెవరు? తమదేవూరు?' అని అడిగాను. 'నాది ఫలానావూరు, తెలంగాణాప్రాంతం' అన్నాడు.

'అయితే తమరీ నెల్లూరుపట్టణానికి యెందుకు వేంచేసినట్లు?'

'నెల్లూరులో నేనొక ప్రభుత్వోద్యోగిని'

'తమరిది ఏశాఖలో వుద్యోగం?'

'అర్కియాలజీ అంటే పురావస్తుశాఖలో వుద్యోగిని.'

పరమానంద భరితుడ్నయినాను. ఎందుకనంటే పురావస్తు శా స్త్ర మం టే నాకు ప్ర త్యే క మై న ప్రేమాభిమానాలున్నాయి, ప్రవేశం లేకపోయినా. ఆ శాస్త్రంద్వారా

—తరువాయి 11. వ పేజీలో

